మృతుల కుటుంబాలకు పరామర్శ

సిద్దిపేట : జనార్దన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నంగునూరు, సెప్టెంబర్ 27 : నంగునూరు మాజీ ఎంపీపీ లింగంపల్లి లచ్చవ్వ మృతి చెందడంతో శుక్రవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు నర్మెట గ్రామానికి వెళ్లి లచ్చవ్వ మృతదేహానికి నివాళులర్పించారు. తక్షణ సాయంగా రూ. 25 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యకర్త గంధమల్ల ఎల్లయ్య, నాయిని పుష్ప ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట శ్రీ కాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ అజీద్, నారాయణ, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, సెప్టెంబర్ 27 : ఇటీవల అనారోగ్యంతో సిద్దిపేట మాజీ వైస్ ఎంపీపీ, పార్టీ సీనియర్ నాయకులు వీరబత్తిని జనార్దన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వారి కుటుంబాన్ని పరామర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, పట్టణ కౌన్సిలర్లు పసకుల సతీశ్, రాపెల్లి విభోభ, బీఆర్ఎస్ నాయకులు (శ్రీనివాస్ యాదవ్, బింగి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కన్‌స్ట్రక్షన్ కార్యాలయం ప్రారంభం

సిద్దిపేట, సెప్టెంబర్ 27 : సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ రోడ్డులో స్మార్ట్ కన్‌స్ట్రక్షన్ నూతన కార్యాలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, కౌన్సిలర్ మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పక్కాగా ధాన్యం సేకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : ధాన్యం కొనుగోళ్ల విషయమై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికతో ముందుకెళ్లాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై శుక్రవారం ఐడీవోసీలోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో నవంబర్ 2024 నుంచి జనవరి 2025 నాటికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందన్నారు. అందుకు అనుగుణంగా 417 కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయడంతో పాటు ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావులేకుండా పనులు చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్డీ వో జయదేవ్ ఆర్య, వ్యవసాయ అధికారి రాధిక, సివిల్ సప్లై తనూజ, డీఎం సివిల్ సప్లై ప్రవీణ్, పీడీ మెప్మా హన్మంత్ రెడ్డి, అధికారి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, సెప్టెంబర్ 27 : ప్రభుత్వ కార్యక్రమంలో నాయకులను ఆహ్వానిస్తూ ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని దుబ్బాక మాజీ జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దుబ్బాకలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శుక్రవారం కలెక్టర్, పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నాయకులు పాల సాయిరాం, మోహన్ లాల్, కొత్త కిషన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శేర్ల కైలాసం, చెపూరి శేఖర్‌గౌడ్, వేల్పుల స్వామి, పుల్లగూర్ల రాజిరెడ్డి, పులి రాజు, బై రాగౌడ్, శ్రీకాంత్, ఎల్లం, నవీన్ తదితరులు ఉన్నారు.

ప్రొటోకాల్‌కు విలువ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

రాయపోల్, సెప్టెంబర్ 27 : చేరుకు శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వ కార్యాలయ ప్రోగ్రాంలో స్టేజీమీదకి అధికారులు పిలవడం దారుణమని రాయపోల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, మాజీ జడ్పీటీసీ యాదగిరి విమర్శించారు. పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాప్రతినిధులను కాదని ఓట్లతో ఓడిన వ్యక్తిని ప్రభుత్వ కార్యక్రమంలో స్టేజీమీద కుర్చోబెట్టడంపై తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.

కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

దుబ్బాక, సెప్టెంబర్ 27 : దుబ్బాకలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావలనే గొడవ చేశారని, ప్రభుత్వ కార్యక్రమంలో కనీసం ఆ పార్టీ నాయకులు ప్రొటోకాల్ పాటించకపోవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు రొట్టే రాజమౌళి విమర్శించారు. దుబ్బాకలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్లాడారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి) సెప్టెంబర్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అరాచకం కొనసాగుతుందని బీఆర్ఎస్ పార్టీ అక్బర్‌పేట-భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి అన్నారు. శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ అహంకారం వీడితే మంచిది

కాంగ్రెస్ ప్రభుత్వం అహంకార ధోరణినీ వీడితే మంచిదని బీఆర్ఎస్ పార్టీ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ అన్నారు. మిరుదొడ్డిలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

గేమ్స్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర ఎస్సీఎస్టీకమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక, సెప్టెంబర్ 27 : పాఠశాలలో చదువుకునే విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్‌స్కూల్‌లో శుక్రవారం 68వ ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్‌ఆఫ్ ఫెడరేషన్) క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ కమిషన్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వల అనంతరం క్రీడలను ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంఈవో ప్రభుదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిబాబు , స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కొండ లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్‌లో కొండ లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

ములుగు : కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న ఉద్యానవర్సిటీ వీసీ నీరజా ప్రభాకర్

పోరాటయోధుడు.. కొండా లక్ష్మణ్

స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. శుక్రవారం బాపూజీ జయంతి సందర్భంగా ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, సెప్టెంబర్ 27



సిద్దిపేట : కొండా లక్ష్మణ్ జయంతిలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

హుస్నాబాద్‌లో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత తదితరులు

హుస్నాబాద్‌టౌన్ : మున్సిపల్‌కార్యాలయంలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకన్న

మద్దూరులో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి) సెప్టెంబర్ 27 : విద్యార్థులు కష్టమనకుండా ఇష్టపడి విద్యను అభ్యసించి భవిష్యత్‌లో ఉన్నత స్థానాల్లో నిలువాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలకు సమయ పాలన పాటిస్తూ సరళమైన పదాలతో చిన్నారులకు విద్యా బోధనలు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గెలుపొందిన కస్తూర్బా పాఠశాల జట్టుకు బహుమతి అందస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, సెప్టెంబర్ 27: విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించి గజ్వేల్‌కు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడల ముగింపు కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానోత్సవం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి రోజు క్రీడల్లో పాల్గొనడంతో శరీరంగా ఎంతో ఉత్సాహంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సిద్దిపేట బస్ డిపోకు మూడో స్థానం

అభినందన సభలో మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ ప్రభులత

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 27 : ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించినందుకు సిద్దిపేట ఆర్టీసీ డిపో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం అభినందనీయమని మెదక్ రీజినల్ మేనేజర్ ప్రభులత సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సిద్దిపేట ఆర్టీసీ డిపోలో అభినందన సభను నిర్వహించారు. డిపోను రాష్ట్రంలో మూడో స్థానం నలిచి రెండు లక్షల నగదు బహుమతి అందుకోవడంలో అందరి కృషి ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి రాష్ట్రంలో సిద్దిపేట డిపో ప్రథమ స్థానంలో నిలిపాలని ఆమె ఆకాంక్షించారు.అంతకుముందు సిబ్బందిని డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డితో కలిసి ప్రభులత ఘనంగా సత్కరించారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

ములుగు, సెప్టెంబర్ 27 : కుటుంబ కలహాలతో ఓ వివాహిత చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని జప్తిసింగాయపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కుకునూర్ రమేశ్, శ్యామల దంపతుల కూతురు మమత (22) మేడ్చల్ మండలం రామన్‌కోల్ గ్రామానికి చెందిన తరిగొప్పుల నర్సింహులుతో నాలుగేండ్ల కింద వివాహం జరిగింది. గొడవలతో ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలోని తన పుట్టినింటికి వెళ్లి ఉంటుంది. కాగా శుక్రవారం జప్తిసింగాయపల్లి సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రేమ పేరుతో బంగారం కాజేసిన ఘనుడు

తొగుట, సెప్టెంబర్ 27 : ప్రేమ పేరుతో మోసం చేసి బంగారం కాజేసిన సంఘటన తొగుటలో శుక్రవారం చోటు చేసుకుంది. తొగుట ఎస్సై రవికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం.. మిరుదొడ్డి మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన శిరీష తొగుట మండల కేంద్రానికి చెందిన సిలివేరి నరేశ్ గౌడ్ మూడేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. శిరీష వద్ద ఉన్న ఆరు తులాల బంగారం, రూ. రెండు లక్షల ముపై వేలు తీసుకున్నాడు. ఇదే క్రమంలో గొడవ పడి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడగా శిరీష నుంచి నేను బంగారం కాని డబ్బులు తీసుకోలేదని తెలిపారు. దీంతో శుక్రవారం శిరీష పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మత్స్యకారులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం

మాట్లాడుతున్న ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్

సిద్దిపేట కమాన్, సెప్టెంబర్ 27 : జూలైలో పంపిణీ చేయాల్సిన ఉచిత చేప పిల్లలను కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయకపోవడం మత్స్యకారులను చిన్నచూపు చూసిన ట్లేనని ముదిరాజ్ హక్కు ల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ హక్కుల సాధన సమితి యువత రాష్ట్ర అధ్యక్షుడు పడిగే ప్రశాంత్ ముదిరాజ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ముదిరాజ్ నాయకులు రెడ్డి , యాదగిరి అన్నారు. శుక్రవారం వారు మా ట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూలై, ఆగస్టు మాసాల్లోపే మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ జరిగేదన్నారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులను ముఖ్యంగా ముదిరాజ్ జాతిని చిన్నచూపు చూస్తూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉచిత చేప పిల్లల పంపిణీ చేయకపోవడం బాధకరమన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల ముదిరాజులపై దాడులు చేస్తూ చేపల చెరువులలో విషం కలిపి చేపలను చంపుతూ ముదిరాజులను గ్రామాల నుంచి బహిష్కరణ చేస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. అందుకు నిదర్శనం సిద్దిపేట జిల్లా ఖాజీపూర్ గ్రామమని వారు మం డిపడ్డారు.

పలు ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట, సెప్టెంబర్ 27 : పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పర్యటించారు. 9 వార్డులో కౌన్సిలర్ సతీశ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో నూతన సీసీరోడ్డు వేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మురుగు కాల్వల వద్ద పిచ్చి మొక్కలు, గడ్డి తొలిగించాలని ఆదేశించారు. నూతన గృహం వద్ద ఉన్నటువంటి చెత్తను వెంటనే తొలిగించాలని యజమానులకు సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బతుకమ్మ పండుగ రానున్న నేపథ్యంలో పట్టణంలోని ఇమాంబాద్, గాడిచెర్లపల్లి, మచ్చ వానికుంట చెరువుల వద్ద పర్యటించారు. మైత్రివనం ఫేస్ -2 ,రోడ్ నంబర్ -3 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య ఉందని కమిషనర్ దృష్టికి రాగా అధికారులతో కలిసి సమస్యకి కారణమైన చుట్టు పక్కల అపార్ట్‌మెంట్ వారిని పిలిచి అవగాహన కల్పించారు. కౌన్సిలర్ సతీశ్, పాతూరి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తపాస్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ

కొమురవెల్లి, సెప్టెంబర్ 27 : మండలంలోని తపాస్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి ఎల్లం కి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో బొమ్మగోని రమేశ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వంటగదితో పాటు నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించడంతో పాటు పలు సూచన లు చేశారు.

మర్కూక్ మండలంలో ఆయిల్‌పామ్ కోత ప్రారంభం

మర్కూక్, సెప్టెంబర్ 27 : మర్కూక్ మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సామల సంజీవరెడ్డి ఆయిల్‌పామ్ పంట మొదటి కోతను శుక్రవారం ఏవో నాగేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెల పరిమాణం, బరువు ఆశించిన మేరకు వచ్చిందని, రైతు సాగుచేస్తున్న 10 ఎకరాల్లో సుమారు 4 నుంచి 5 టన్నుల దిగుబడి రావడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ గెలలను నంగునూరు మండలంలోని నర్మెట్ట ఫ్యాక్టరీకి తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంజీవరెడ్డి చేతికి పంట రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. మిగతా రైతులు కూడా ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రజనికాం త్, విష్ణువర్ధన్, అధికారి విజయ్, రైతులు పాల్గొన్నారు.

ఆలయానికి వంట పాత్రల వితరణ

వంటపాత్రలు అందజేస్తున్న కుటుంబసభ్యులు

హుస్నాబాద్‌రూరల్, సెప్టెంబర్ 27: మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన బోనగిరి నర్సయ్య వంట పాత్రలను అందించారు. ఆలయంలో ప్రతి రోజూ నిత్యాన్నదానం జరగాలని కోరుతూ రూ. 30వేల విలువ గల వంట పాత్రలను అందించినట్లు నర్సయ్య పేర్కొన్నారు. ఈవో కిషన్‌రావు, అర్చకులు నరసింహమూర్తి, వాసుదేవశర్మ, భక్తులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Financial Syndicate

పాలమాకుల (13404), శాఖ) ఇం.నం. 5-56/2, గ్రౌండ్ & 1ప అంతస్తు పాలమాకుల (గ్రా), నంగునూర్ మండలం, సిద్దిపేట జిల్లా – 502375 ఫోన్ : 8008581424

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, పాలమాకుల శాఖ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**, పాలమాకుల శాఖ కు బకాయి **రూ. 23,66,011.92** (ఇరవై మూడు లక్షల అరవై ఆరు వేల పదకొండు వేల తొంభై రెండు పైసలు మాత్రమే). (28.05.2024 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు)లను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది

రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు, చిరునామా: రేకుల పల్లి భాగ్యమ్మ (రుణగ్రహీత & తనఖాదారు), భర్త మహేందర్ రెడ్డి ఇ.నం. 1-43, వెంకటాపూర్ నంగనూర్ మండలం, సిద్దిపేట- 502375, **రేకులపల్లి కోటేశ్వర్ రెడ్డి (ఉమ్మడి రుణగ్రహీత)** తండ్రి మహేందర్ రెడ్డి ఇం.నం. 1-43, వెంకటాపూర్ నంగనూర్ మండలం, సిద్దిపేట్ - 502375. **రేకులపల్లి ప్రశాంత్ రెడ్డి (ఉమ్మడి రుణగ్రహీత)** తండ్రి మహేందర్ రెడ్డి ఇం.నం. -1-43, వెంకటాపూర్ నంగనూర్ మండలం, సిద్దిపేట్-502375. **రేకులపల్లి శ్రీకాంత్‌రెడ్డి (హామీదారు)** తండ్రి వెంకట్ రెడ్డి. వెంకటాపూర్ నంగనూర్ మండలం. సిద్దిపేట్-502375.

ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ: వెంకటాపూర్ రెవెన్యూ గ్రామం వద్ద గల 151-00 చ.గజాల బిల్డ్‌రప్ కూల్చివేసిన ఇంటి నం. 1-43 యావత్తు. మాతో ఒక దస్తావేజును అమలు చేసారు. నం. 8441/2017 తేది: 15.12.2017 సరిహద్దులు: తూర్పు: ఆర్. నర్సింహారెడ్డి ఖాళీ స్థలం, పడమర: 40అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: కె. యాదగిరి రెడ్డి ఇల్లు దక్షిణం : 30అడుగుల వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 14,31,400/- **బయానా(EMD): రూ. 1,43,140/-**

వేలం తేది & సమయం: 30.10.2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం.వరకు (అమ్మకం ముగిసేంతవరకూ ప్రతిసారీ 5 నిమిషాల కాలవ్యవధి గల అపరిమిత పొడిగింపులతో) బయానా దాఖలుకు చివరి తేది: 29.10.2024న సా. 5.00 గం.వరకు

బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు లేవు. ఆస్తి బ్యాంక్ లాంఛనప్రాయ స్వాధీనత క్రింద కలదు. రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని M/s PSB అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ E-bkray పోర్టల్ యొక్క ఇ-వ్యాలట్‌లో లేదా సదరు చలాన్‌లో తెలిపిన విధంగా అకౌంట్ వివరాలను NEFT/RTGS ద్వారా బయానా డిపాజిట్ చేయడానికి చలాన్‌ని జనరేట్ చేయడం ద్వారా డిపాజిట్ చేయాలి.

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ శ్రీ కె. రాజు, మేనేజర్ కెనరా బ్యాంక్, పాలమాకుల శాఖ, ఫోన్ నం. 8008581424 వారిని సంప్రదించవచ్చును.

తేది: 26-09-2024, ప్రదేశం: వరంగల్ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.**

సమయపాలన పాటించని అధికారులు

బోసిపోయిన రాయపోల్ ఎంపీడీవో కార్యాలయం

ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న ఈజీఎస్ కార్యాలయం

- పదకొండు దాటినా విధులకు రాని సిబ్బంది
- అధికారుల కోసం అర్జీదారుల ఎదురుచూపులు

రాయపోల్, సెప్టెంబర్ 26 : రాయపోల్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సమాయపాలన పాటించడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక రోజు కాదు ఎప్పుడు అధికారులు సమయపాలన పాటించడంలేదు. కార్యాలయ సమయం 10 గంటలకు తేరుచుకోవాల్సింది పోయి ఏకంగా 11 గంటల వరకు తేరుచుకోవడంలేదని అర్జీదారులు వాపోతున్నారు. అధికారులు సైతం చుట్టం చూపుగా వస్తుండడంతో వారిని అడిగేవారు కరువైపోయారు. కనీసం ఎంపీడీవో కార్యాలయానికి అటెండర్ కూడా లేకపోవడంతో కార్యాలయ పరిస్థితి దారుణంగా ఉందంటున్నారు. అధికారుల రాక కోసం వివిధ గ్రామాల నుంచి వస్తున్న అర్జీదారులు చెట్ల కింద పడిగాపులు కాస్తున్నారు. కాగా అర్జిదారులు శుక్రవారం మండల పరిషత్ కార్యలయం వద్దకు వెళ్లగా, 10-30 కూడా ఎంపీడీవో కార్యాలయ తలుపులు తేరుచుకోలేదు. వివిధ శాఖల అధికారులు కూడా విధులకు హాజరు కాలేదు. ఎట్టకేలకు 11 గంటలకు ఒక్కక్కరూ విధులకు కొంతమంది శాఖ అధికారులు మాత్రమే విధులకు హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయం లోపల ఉండండంతో వారు ఎప్పుడు వస్తున్నారో.. ఏప్పుడు పోతున్నారో... తేలియని పరిస్థితి నెలకొంది. అసలే సిబ్బంది కొరత ఉన్న కొద్ది మంది అధికారులు సమయపాలన పాటించడంలేదని వివిధ గ్రామల ప్రజల పేర్కొంటున్నారు. ఈజీఏస్ సిబ్బంది కూడా సమయపాలన పాటించకపోవడంతో కూలీలకు ఇబ్బందిగా మారింది. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది సమాయాపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

శారీరక ధృడత్వానికి క్రీడలు దోహదం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

ములుగు, సెప్టెంబర్ 27 : పిల్లల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు దోహదం చేస్తాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తునికి బొల్లారంలోని జిల్లా పరిషత్ ఉన